

నేటి దినపత్రిక

# సూర్య అన్నమయ్య

www.suryaa.com

గురువారం | 31 జులై 2025

పేజీలు 8




# రైట్..రైట్..!

- వాళ్లు రైట్ అంటే రిజిస్ట్రేషనే!

- డమ్మీ పీసుగా సబ్ రిజిస్ట్రార్

- చిట్వేలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైటర్లదే రాజ్యం

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రిజిస్ట్రేషన్ శాఖలో రైటర్ల హవా రోజు రోజుకి పెరిగిపోతుంది. ముఖ్యంగా చిట్వేలి మండలంలో ఉన్న రిజిస్టార్ కార్యాలయంలో రిజిస్టార్ కంటే రిజిస్టర్ కార్యాలయం వద్ద ఉన్న కొందరు రైటర్ల హవానే జోరుగా కొనసాగుతుంది. ఏ రిజిస్టర్ కావాలన్నా, కార్యాలయంలో ఏ పని కావాలన్నా సబ్ రిజిస్టర్ దగ్గరికి వెళ్లే ముందు ఇక్కడ ఉన్న కొందరు రైటర్ల అనుమతి తప్పనిసరి అని తెలుస్తోంది. ఎందుకంటే సబ్ రిజిస్టార్లు ఇతర ప్రాంతాల నుంచి వస్తున్నడం ఇక్కడ సమస్యలు వారికి తెలియకపోవడం, దీనికి తోడు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో జరిగే పర్సంటేజీల విషయం బయటికి పొక్కకుండా ఉండాలంటే రైటర్ల పాత్ర ప్రధానంగా ఉంటుందనీ, అందుకే రైటర్లు చెప్పినట్లు సబ్ రిజిస్టర్లు వినే పరిస్థితి వచ్చిందని పలువురు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం చిట్వేలి మండలంలో సబ్ రిజిస్టర్ పెత్తనం కంటే ఇతరుల పెత్తనమే కార్యాలయంలో ఎక్కువైందని, ఆఖరకు ఎవరికైనా చందా ఇవ్వాలన్నా కూడా రైటర్ల అనుమతి లేనిది జరిగే పరిస్థితి కనపడటం లేదని, ఈ కార్యాలయాన్ని అడ్డుపెట్టుకొని కొందరు రైటర్లు బాగానే వెనకేసుకుంటున్నారని పలువురు కోడై కోస్తున్నారు.

> చిట్వేలి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రైటర్లదే రాజ్యంగా నడుస్తోంది. కండక్టర్ రైట్ రైట్ అంటే బస్సును ముందుకు పోనిచ్చే డ్రైవర్ లాగా, డాక్యుమెంట్ రైటర్లు రైట్ అంటే చాలు సబ్ రిజిస్ట్రార్ ఎలాంటి డాక్యుమెంటునైనా రయ్యిమని రిజిస్ట్రేషన్ చేసేస్తున్నాడనే విమర్శలు వస్తున్నాయి. కొందరు రైటర్లు ఎవరు సబ్ రిజిస్టర్ గా వచ్చినా వారిని నయానో భయానో గుప్పిట పెట్టుకొని ఆడిస్తున్నారని చిట్వేలి మండల ప్రజలు కోడైకొస్తున్నారు.

**అక్రమ సంపాదన కూడా వారి ద్వారానే...**

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో పర్సంటేజీ ప్రకారం భూమి విలువను బట్టి పర్సంటేజ్ తీసుకోవడం ప్రతి ఒక్కరికి తెలిసిందే. ఇది బహిరంగంగానే జరుగుతున్న ప్రస్తుతం ఈ అడ్డగోలు వసూళ్లలో కూడా కొందరు రైటర్లు దగ్గరుండి తతంగం పూర్తి చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్రదర్శనకు ఉంచుతున్న ఏ ఒక్క పనికి అక్కడ వేసిన రేట్లు తీసుకోవడం లేదని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు చెప్పినట్లే వ్యవహరిస్తూ అయిన వారికి కంచాల్లో కాని వారికి ఆకుల్లో అన్నట్లు కొందరు రైటర్లు చెప్పిన వారికి కళ్ళు మూసుకుని రిజిస్టర్లు చేస్తూ, రైటర్ల అనుమతి లేని వారికి నానా నిబంధనలు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే చిట్వేలు కార్యాలయంలో గతంలో జరిగిన సంఘటనలు చూస్తే అనేక రికార్డులు కూడా కాలిపోయిన సందర్భాలు ఉన్నాయి. దీనికి తోడు కార్యాలయ సిబ్బంది కంటే స్టాంపు రైటర్లు, వారి అనుచరులు, వారి కార్యాలయంలో పనిచేసే వారే అధికంగా రిజిస్టర్ కార్యాలయంలో కనిపిస్తున్నారనీ, రైటర్ల అనుమతి లేకపోతే రిజిస్టర్ బండి రైట్ రైట్ అనే పరిస్థితి లేనట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. అటు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇటు కొందరు స్టాంప్ రైటర్ల ఆఫీసులకు మంచి సాన్నిహిత్యం ఉండడంతో చిట్వేలిలో స్టాంప్ రైటర్ల హవా జోరుగా కొనసాగుతుంది. ఇదే అదనుగా అధికారులను గుప్పిట పెట్టుకొని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, అతి త్వరలోనే చిట్వేలు కేంద్రంగా జరిగిన కొన్ని అనధికార రిజిస్ట్రేషన్ లపై ఉన్నతాధికారులు విచారించి అవకాశం మెండుగా కనిపిస్తుంది. మొత్తానికి సబ్ రిజిస్టార్ లనే గుప్పిట పెట్టుకుని ఆడిస్తున్న కొందరి పంట ప్రస్తుతానికి అయితే బాగానే పండుతుంది.

# ఉప ఎన్నికపై జోరుగా మంతనాలు

-భారీ మద్దతు కూడా కట్టేందుకు చమర్తి ప్రయత్నాలు

-ఉప ఎన్నికల ప్రతిష్టాత్మకంగా తీసుకున్న టిడిపి

-గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న పార్లమెంట్ అధ్యక్షులు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్:** ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నిక లో టిడిపి విజయం కోసం రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పలువురు నాయకులను కలుస్తూ ఎట్టి పరిస్థితుల్లో టిడిపి విజయం సాధించేలా వ్యూహాల రచిస్తున్నారు. ఒంటిమిట్ట జడ్పిటిసిగా ఉన్న ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నికవ్వడంతో ఉప ఎన్నిక వచ్చింది. ఈ ఉప ఎన్నిక కడప జిల్లా పరిధిలో రాజంపేట అసెంబ్లీ నియోజకవర్గంలో ఉండడంతో అధికార పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో

మిగతా 2లో



# అక్రమాల పై ఫిర్యాదు చేస్తే దాడులు చేస్తారా?

-టిడిపిలో చేరి టిడిపి కార్యకర్తలపై దౌర్జన్యాలా?

-కోవర్ట్ రాజకీయాలకు పాల్పడుతున్న వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

-భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై అధిష్టానం కఠినమైన చర్యలు తీసుకోవాలి

-వైసీపీలో దోచుకుని, అక్రమాలు కాపాడుకునేందుకే టిడిపిలో చేరారు,,

- భూ ఆక్రమణకు, దాడికి పాల్పడిన అరుణ్ కుమార్ పై కేసు నమోదు చెయ్యాలి

- ఫిర్యాదు చేసిన తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి ఆంజనేయులు

**సుండుపల్లి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం జి. రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ లో రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన మేడా బాబు అనుచరుడుని అని చెప్పుకొని భూ కబ్జాలకు, దొంగ పింఛన్లు ఇప్పిస్తున్న అరుణ్ కుమార్ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి ఆంజనేయులు నాయుడు తెలియజేశారు. దానిని మనసులోనే ఉంచుకొని కుట్రపన్ని కొంతమంది యువతతో వచ్చి తనపై దాడి చేసిన జొన్నల అరుణ్ కుమార్ పై కేసు నమోదు చేయాలని, అలాంటి వారికి సహకరిస్తున్న టిడిపి నాయకులను టిడిపి పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని టిడిపి మండల నాయకులు పాత్రికేయుల సమావేశంలో అధిష్టానానికి విన్నవించారు. అనంతరం మండల టిడిపి పార్టీ

మిగతా 2లో






## జడ్పీటిసి సభ్యుడిగా కాంగ్రెస్ తరపున పూల భాస్కర్ నామినేషన్

**రాజంపేట రూరల్, మేజర్ న్యూస్:** కడప జిల్లా జడ్పీటిసి సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీ తరపున రాజంపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూల భాస్కర్ నామినేషన్ దాఖలు చేశారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశానుసారం అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షులు గాజుల భాస్కర్ సూచన మేరకు బుధవారం సాయంత్రం ఆయన నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షుడు మహదేవయ్య, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు గురవయ్య, సేవాదళ్ అధ్యక్షురాలు విజయదోజి తదితర కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిపిటి, రాయచోటి లో టిటనస్ వ్యాక్సిన్ డ్రైవ్ విజయవంతం

### -100 మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ పూర్తి



**రాయచోటి,మేజర్ న్యూస్:** గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్, రాయచోటిలో ఈరోజు టిటనస్ వ్యాక్సిన్ డ్రైవ్ పేరుతో ఒక-రోజు ఆరోగ్య కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా 100 మంది విద్యార్థులకు టిటనస్ వ్యాక్సినేషన్ విజయవంతంగా పూర్తిచేయబడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎం. రియాజ్ బైగ్ (డిపిఎమ్ఓ), ఎస్. నూర్జహాన్ (సూపర్వైజర్), ఎం. నంద కుమారి మరియు సి. రణమ్మ (ఏఎన్ఎం లు) వీరంతా టిటనస్ వ్యాక్సిన్ అవసరం, ఉపయోగాలు, మరియు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ "విద్యార్థుల ఆరోగ్య భద్రత కోసం ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరం. వ్యాక్సినేషన్ అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరి. ఈ రోజు 100 మంది విద్యార్థులు వ్యాక్సినేషన్ తీసుకున్నందుకు ఆనందంగా ఉంది" అని తెలిపారు. ఎన్ఎస్ఎస్ విభాగం, కళాశాల సిబ్బంది, మరియు విద్యార్థుల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. రిసోర్స్ పర్సన్ ఎం. రియాజ్ బైగ్ మాట్లాడుతూ: "టిటనస్ వ్యాక్సిన్ అనేది ప్రతి ఒక్కరికీ తప్పనిసరి. ఇది ప్రమాదకరమైన అంటువ్యాధులను నివారించడంలో కీలక పాత్ర పోషిస్తుంది." అలాగే ఆయన అన్నారు.



# ఉప ఎన్నికపై జోరుగా మంతనాలు

**(మొదటి పేజీ తరువాయి)**ఆ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ చమర్తి మండలంలోని పలువురు నాయకులు కలుస్తూ మద్దతు కూడా కడుతున్నారు. ముఖ్యంగా టిడిపి అభ్యర్థి ఎవరైనా వైసిపికి దీటుగా ఎదుర్కొని టిడిపి జెండా ఎగరవేసేలా వ్యూహాలు రచిస్తున్నారు. బుధవారం నాడు ఒంటిమిట్ట మండలంలో ని కొంతమంది నాయకులను ఆయన కలిసి మద్దతు కూడగడుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ హయాంలో ఒంటిమిట్ట మండలంలో అరాచకాలు, ఆక్రమణలు, దౌర్జన్యాలు తప్ప ఏమీ లేవని, అందుకే ఆంధ్ర భద్రాద్రి అభివృద్ధి చెందాలంటే కూటమి అభ్యర్థి తోనే సాధ్యమని , అందుకే మండల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి టిడిపికి మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, టిడిపి నాయకులు రమణ, నల్కాట్పల్లి సర్పంచ్ వెంకటరెడ్డి, భాష, రాజారెడ్డి, రోశయ్య, శివారెడ్డి, మల్లేష్ యాదవ్, పిచ్చయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమాల పై ఫిర్యాదు చేస్తే దాడులు చేస్తారా?



**(మొదటి పేజీ తరువాయి)**కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మండల ఆర్గనైజర్ సెక్రెటరీ శివరాం నాయుడు, తెలుగు యువత పార్లమెంట్ కార్యదర్శి ఆంజనేయులు నాయుడు లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కోసం తెలుగుదేశం పార్టీ అభ్యున్నత కోసం అహర్నిశలు కష్టపడి, పార్టీ అధికారం చేపట్టడానికి కృషి చేసినందుకుగాను గుర్తించకపోయిన బాధపడే వాళ్ళము కాదని, నిన్న లేక మొన్న పార్టీలోకి వచ్చిన కోవర్ట్ నాయకులు, కార్యకర్తలు నిజమైన టిడిపి కార్యకర్తల పైన దౌర్జన్యాలకు పాల్పడుతూ దాడులు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే గత ప్రభుత్వ హయాంలో దొంగ పింఛన్లను ఇప్పించడానికి కేరాఫ్ అడ్రస్ గా, భూ కబ్జాలకు పాల్పడిన అరుణ్ కుమార్ పై జిల్లా అత్యున్నత అధికారికి ఫిర్యాదు చేస్తే ఆ ఫిర్యాదు పై ఎంక్వయిరీ వచ్చిన అధికారులను బెదిరించి ఫిర్యాదు చేసిన మాపై దాడి చేయడం హీనమైన చర్యని పేర్కొన్నారు. ఇలాంటి కోవర్ట్ నాయకులను కార్యకర్తలను, టిడిపి అధిష్టానం చర్యలు తీసుకొని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ నిజమైన కార్యకర్తలకు అండగా నిలవాలని ఆవేదనను వ్యక్తం చేశారు. అంతేకాకుండా రెవిన్యూ శాఖలో వీఆర్ ఏ గా పని చేస్తున్న నాగరాజ అనే వ్యక్తి అరుణ్ కుమార్ కి అండగా నిలిచి ఫిర్యాదు చేసిన వారిపై దాడి చేయమని మద్దతు పలికాడని, అలాగే అరుణ్ కుమార్ పై మండల రెవెన్యూ అధికారులకు పలుసార్లు ఫిర్యాదు చేసిన భూ ఆక్రమణకు పాల్పడుతున్న వారికి సహకారం అందించడమే తప్ప ఫిర్యాదులపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా భూ అక్రమనకు పాల్పడుతున్న ఆక్రమణదారులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ అరుణ్ కుమార్ అనే వ్యక్తి దొంగ సదరం సర్టిఫికెట్లను సృష్టించి దొంగ పింఛన్లు ఇప్పించడమే కాకుండా లక్షల రూపాయల ప్రభుత్వ ధనాన్ని లూటీ చేయడం జరిగిందన్నారు. దొంగ పింఛన్లను తీసేసినారని అరుణ్ కుమార్ తన రాజకీయ గురువు అయిన మేడా బాబుకు తెలియజేస్తే ఆ మేడా బాబు పది రోజుల్లో నేను రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి అవుతాను నువ్వు ఎన్ని పించన్లైనా పెట్టుకో నేను అండగా ఉంటానని చెప్పడం జరిగిందని, ఇలాంటి వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా శాశ్వతంగా పార్టీలో సభ్యత్వం లేకుండా చేయాలని విలేకరుల సమావేశంలో సదరు నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎంపీటీసీ బాబు నాయుడు, తెలుగు యువత అసెంబ్లీ అధికార ప్రతినిధి కిరణ్ కుమార్ నాయుడు, జి రెడ్డివారిపల్లి గ్రామ అధ్యక్షుడు ఏం రెడ్డయ్య నాయుడు, బూత్ కన్వీనర్ కే నాగరాజ నాయుడు, టిడిపి మండల నాయకులు సురేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్టలో కూటమి జెండా ఎగరడం ఖాయం

### -కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిద్దాం,,,

### -రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్** కడప జిల్లా, రాజంపేట అసెంబ్లీ పరిధిలోని ఒంటిమిట్ట మండలంలో జరగనున్న జడ్పీటిసి ఉప ఎన్నికల్లో కూటమి జెండా ఎగడం ఖాయమని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ హన్ రాజు తెలియజేశారు. ఒంటిమిట్టలో ఉప ఎన్నిక సందర్భంగా టిడిపి శ్రేణులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా, ఎవరు ఎంత డబ్బు వెదజల్లినా, ఎంత అడ్డదారులు తొక్కిన ఒంటిమిట్టలో ఎగిరేది కూటమి ఆధ్వర్యంలోని జెండా నేనని ఆయన తెలియజేశారు. సమిష్టిగా పనిచేసి ఒంటిమిట్ట మండల జడ్పీటిసి ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఘన విజయాన్ని అందిద్దామని, ప్రతి నాయకుడు, కార్యకర్త ఉప ఎన్నిక ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఘనవిజయం కట్టబెట్టి చంద్రబాబునాయుడు కి, లోకేష్ కి కానుకగా అందించాలని, ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో మనం చేసిన మంచిని వివరిస్తూ ప్రజలు పోలింగ్ బూత్ కి వచ్చి మన అభ్యర్థికి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని, ప్రతిష్టాత్మకంగా తీసుకొని మాటలు కాకుండా చేతల్లో మన సత్తా చూపించినప్పుడే విజయం సాధించగలుగుతామని ఆయన తెలియజేశారు. ప్రతి గ్రామంలో ప్రతి నాయకునికి తన సత్తా నిరూపించుకునే అవకాశం వచ్చిందని, రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం శ్రేణులు కలిసికట్టుగా పనిచేస్తే ఎలాంటి ఫలితం వస్తుందో ఈ ఒంటిమిట్ట ఉప ఎన్నిక ద్వారా నిరూపించాలని, అధిష్టానంతో పాటు తామంతా ప్రతి నాయకునికి కార్యకర్తకి అండగా ఉంటామని, మంచి అభ్యర్థిని అధిష్టానమే నిర్ణయిస్తుందని, అధిష్టాన నిర్ణయం ప్రకారం అభ్యర్థి ఎవరైనా విజయానికి ప్రతి ఒక్కరూ సంపూర్ణ మద్దతు ప్రకటించాలని, అలాగే నామినేషన్ దగ్గర నుండి ఫలితం వెలువడే వరకు ప్రతి నాయకుడు కార్యకర్త అప్రమత్తంగా ఉంటూ ఓటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని, మనం అధిష్టానానికి ఈ గెలుపును కానుకగా ఇస్తే మన నియోజకవర్గానికి, మండలానికి పెద్ద ఎత్తున నిధులు వచ్చే అవకాశం ఉందని, అభివృద్ధి కూడా పెద్ద ఎత్తున జరుగుతుందని, కావున మన ప్రాంత అభివృద్ధి కోసం ఈ గెలుపు ఎంతో ముఖ్యమని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మహిళా రైతు సంఘాలకి రివలింగ్ ఫండ్ పంపిణీ

**చిన్నమండెం మేజర్ న్యూస్:** దేవగుడిపల్లి గ్రామపంచాయతీలోని వెలుగు ఆఫీస్ యందు బుధవారం 30 రైతు మహిళా సంఘాలకు మినిస్టర్ రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ గారి చేతుల మీదుగా ఒక్కొక్క సంఘానికి 10000 రూపాయలు చొప్పున 30 సంఘాలకు మూడు లక్షల రూపాయలు అందజేయడం జరిగినట్లు ఏపీఎం రెడ్డమ్మ తెలిపారు పడమటి కోన కేశపురం చిన్నమండెం సాగిబండ గ్రామాల్లో గల 30 రైతు సంఘం మహిళలకు ఈ రివలింగ్ పండు అందజేసినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వెలుగు అధికారులు రైతు సంఘ మహిళలు తదితరులు పాల్గొన్నారు

## నేడు ఆదిత్య డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

**- ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ వెల్లడి**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక రంగసముద్రం రోడ్,ఆదిత్య డిగ్రీ కళాశాల నందు ఏపి స్టేట్ స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సహకారంతో నేడు (గురువారం) జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.ప్రసాద్ మరియు డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగార్జున తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ జాబ్ మేళాలో సన్ బిజ్,ఇన్స్టాకార్ట్,రామోండ్స్,శ్రీరామ్ చిట్స్ మరియు లైఫ్ ఇన్సూరెన్స్,ఆద్య హెచ్.ఆర్ సొల్యూషన్స్,సీఎంఎన్,రాజసన్,ముకుంద ఫుడ్స్,జంబో టైల్,ఎఫ్.సీ.ఐ అపోలో,టాటా ఎలక్ట్రానిక్స్,పేటియం,యంగ్ ఇండియా,అమెజాన్,ముత్తూట్ ఫైనాన్స్,స్విగ్గి,హెచ్.డి.బీ బ్యాంకు మొదలగు కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు.పదవ తరగతి,ఇంటర్,ఐటీఐ, డిప్లొమా, ఫార్మసీ,డిగ్రీ చదివిన విద్యార్థులు ఆధార్,రెస్యూమ్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు తీసుకొని ఈ జాబ్ మేళాలో పాల్గొనాలన్నారు. రిజిస్ట్రేషన్ కొరకు : 9966655167, 8328347130, 8309995387 అనే మొబైల్ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ అవకాశాన్ని నియోజకవర్గంలోని నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సీతారామ సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి



**పీలేరు,మేజర్ న్యూస్:** బుధవారం రోజు సాయంత్రం మండలంలోని గాలివారిపల్లి గ్రామంలో నూతనంగా వెలిసినటువంటి సీతారామ సమేత అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టబి మరియు మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి వెళ్లిన మంత్రి కి గ్రామ ప్రజలు బాణసంచాలు, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.



## రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా, ఆర్పీఐ (భీమ్ రావ్ అంబేద్కర్) రాయలసీమ సమన్వయకర్తగా గుర్రం నారాయణ




**పీలేరు,మేజర్ న్యూస్:** రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (భీమ్ రావ్ అంబేద్కర్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా తమనం భూషణం గారిని, రాయలసీమ సమన్వయకర్తగా గుర్రం నారాయణని, అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా నక్క వెంకట రమణని నియమిస్తూ నియామక పత్రాన్ని ఆర్పీఐ (భీమ్ రావ్ అంబేద్కర్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమింపబడ్డ ఆర్పీఐ నాయకులు మాట్లాడుతూ ఆర్పీఐ (బి.ఎ) పార్టీ జాతి, వర్గం, మత, లింగభేదాలు లేకుండా సమానత్వాన్ని పాటించాలి అని అదేవిధంగా అణగారిన, శోషిత, దళిత, బహుజన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించి సామాజిక సమానత్వం కోసం పాటుపడుతుందని తెలిపారు. రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలలో ప్రాధాన్యం ద్వారా సామాజిక న్యాయం అమలుకు కట్టుబడి శ్రామిక వర్గాలు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు సామాజిక న్యాయపోరాటం చేస్తామని వెల్లడించారు. దళితులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన వర్గాలకు రాజకీయ శక్తి కల్పించాలన్న అంబేద్కర్ గారి ఆలోచనను ముందుకు తీసుకెళ్లి రాజకీయ ప్రాతినిధ్యం కోసం ప్రజల్ని చైతన్య పరుస్తామని వెల్లడించారు. సమాజంలో సంఖ్యాపరంగా ఎక్కువ అయినా పాలనలో తక్కువ ప్రతినిధ్యం ఉన్న వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. విద్యార్థత ద్వారా సమాజంలో మార్పు సాధ్యమవుతుందన్న అంబేద్కర్ గారి మాటలను గుర్తు చేశారు. అహింస, సమతా, శీలం, జ్ఞానం, కరుణ వంటి బౌద్ధ విలువలను పాటించి భక్తి కంటే జ్ఞానాన్ని ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఆర్పీఐ (బి.ఎ) రాష్ట్ర అధ్యక్షులు మాన్యశ్రీ డాక్టర్ ఉప్పులేటి దేవి ప్రసాద్ గారి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషిచేస్తామని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంతోనే మహిళా సాధికారత సాధ్యం

**-50వేల రూపాయల గుడ్ల అమ్మకపు బండిని ఉచితంగా అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం.**

**-రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

**-గ్రామీణ ప్రజలకు జీవనోపాధి, పౌష్టికాహార లభ్యతే ధ్యేయంగా గుడ్ల అమ్మకపు బండ్ల పంపిణీ**

**-జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**రాయచోటి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే మహిళా సాధికారత సాధ్యమైందని, 50వేల రూపాయల గుడ్ల అమ్మకపు బండిని జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని రాష్ట్ర రవాణా యోజన క్రీడల శాఖ మాత్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లో... రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి లు... అన్నమయ్య జిల్లాలో వివిధ ఎస్ హెచ్ జి గ్రూపుల నుండి ఎంపిక చేసిన పదిమందికి 10 గుడ్ల అమ్మకపు బండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..... రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం వల్లే మహిళా సాధికారత సాధ్యమైందన్నారు. మహిళా సంఘాలు అభివృద్ధి చెందడానికి చంద్రబాబు నాయుడు గారు ఎంతో కృషి చేశారని ఆ కృషి ఫలాలే నేడు రాష్ట్రంలోని వివిధ ఎస్హెచ్జి గ్రూపుల ద్వారా మహిళలందరూ పొందుతున్నారన్నారు. మహిళా సంఘాలకు అందజేసిన గుడ్ల అమ్మకపు బండ్లు పౌష్టికాహారంతో పాటు గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కలిగిస్తాయన్నారు.ఒక్కొక్క గుడ్డు అమ్మకపు బండి కయ్యే ఖర్చు 50వేల రూపాయలని, ఈ బండిని రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా అందిస్తున్నట్లుగా పేర్కొన్నారు. జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ సూచనల మేరకు గుడ్లు తినడం వల్ల శరీరానికి పోషకాలు అందుతాయని ప్రజలందరూ ముఖ్యంగా గ్రామీణ ప్రజలు గుడ్లు తినడం అలవాటు చేసుకునే విధంగా ఈ గుడ్ల అమ్మకపు బండ్లు తోడ్పడతాయన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు పౌష్టికాహారాన్ని అందివ్వడం మరియు గ్రామీణ ప్రజలకు జీవనోపాధి కలిగించడం అనే రెండు లక్ష్యాలతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం, జాతీయ గుడ్డు సమన్వయ కమిటీ తో కుదుర్చుకున్న అవగాహన ఒప్పందం మేరకు ఈ గుడ్ల అమ్మకపు బండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ ఒప్పందం ప్రకారం 2025-26 సంవత్సరంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు మొత్తం 1000 ఎస్ హెచ్ జి గ్రూపులలోని ఒక్కొక్క సభ్యురాలికి ఒక గుడ్డు అమ్మకపు బండి చొప్పున మొత్తం 1000 గుడ్డు అమ్మకపు బండ్లను సరఫరా చేయనున్నారన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో అన్నమయ్య జిల్లాకు 10 గుడ్డు అమ్మకపు బండ్లు అందజేయబడ్డాయని వీటిని ఈరోజు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ఈ లబ్ధిదారులకు నమ్మకపు బండితోపాటు గుడ్లతో చేసే రకరకాల వంటకాలపై శిక్షణ ఇస్తుందని ఈ విధంగా చూస్తే 50వేల రూపాయలకు అదనంగా దాదాపు 20,820 రూపాయల లబ్ధి చేకూరనుందన్నారు. లబ్ధిదారులకు గుడ్ల అమ్మకపు బండితోపాటు 15 రకాల వంట పాత్రలు కూడా అందజేయబడ్డాయన్నారు. ఎల్ ఈ డి బల్బు, గ్యాస్ స్టవ్, హాట్ బాక్స్, స్పూన్స్, కట్టరు, నూడిల్స్ పాను, వాటర్ క్యాన్, వంటి 15 రకాల వంట సామాగ్రి అందజేయబడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఎ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# మానవ అక్రమ రవాణాను నిర్మూలనకు అందరూ కృషిచేయాలి






– చైతన్య సంస్థలో అవగాహన కార్యక్రమం

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ఆదేశాల మేరకు జన జాగృతి సేవాసమితి ఫౌండర్,బిజెపి మహిళా మోర్చా డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్,ప్రముఖ న్యాయవాది బాలజ్యోతి విచ్చేశారు.ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాలలోని చిన్నారులు,ఉపాధ్యాయులు మరియు సంస్థ జనరల్ సెక్రెటరీ ఎ.కవితరాణి బాలజ్యోతికి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా బాలజ్యోతి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఎక్కువగా పిల్లలు,మహిళలు, వృద్ధులపై జరుగుతోందన్నారు.ఈ మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్క బిడ్డ అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారితో మాట్లాడకుండా వారు ఇచ్చిన వస్తువులు తీసుకోకుండా పిల్లలపై ఎలాంటి అఘాయిత్యాలు జరిగినా వెంటనే కేకలు వేయాలన్నారు.100 మరియు 1030 హెల్ప్ లైన్లకి ఫోన్ చేసి సమాచారాన్ని అందించాలి.తల్లిదండ్రులు చెప్పినట్లు సంస్థలోని పెద్దవారు చెప్పినట్లు మెలగాలని పిల్లలకు అర్థమయ్యేవిధంగా క్షుణ్ణంగా తెలియజేసి మానవ అక్రమ రవాణా ఫ్లకార్డులను వాటి మీద ఉన్న స్లోగన్స్ పిల్లలతో చదివించారు.సంస్థ జనరల్ సెక్రెటరీ ఏ.కవిత రాణి మాట్లాడుతూ చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలోని చిన్నారులు కూడా ఎక్కడో ఒకచోట మానవ అక్రమ రవాణాకు మరియు బానిసత్వంకు గురై అక్కడ నుంచి విడుదలై సంస్థలో ఆశ్రయం పొందుతున్నారు.కాబట్టి ప్రతి ఒక్క బాలబాలికలు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి తెలుసుకోవాలని,కొత్త వ్యక్తులతో మాట్లాడకూడదని,ఎవరిచ్చిన వస్తువులు తినకూడదని,పాఠశాలలో జరిగే విద్యను బాగా గ్రహించగలిగితే మంచి ఏది,చెడు ఏది అని సులభంగా తెలుసుకోగలరని పిల్లలచే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి పాట ద్వారా అవగాహన కలిగించారు.ఈ కార్యక్రమంలో చైతన్య సేవా సంస్థ ఉపాధ్యాయుల బృందం మరియు ఉపాధ్యాయేతర బృందం,ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులు మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల పిల్లలు పాల్గొన్నారు.

# ఎరువులు దుకాణాలు అకస్మిక తనిఖీ



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పలు ఎరువుల దుకాణాలను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయాధికారి స్రవంతి మరియు తాసిల్దార్ ప్రదీప్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన యూరియాతోపాటు అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు.ప్రైవేటు డీలర్ల వద్ద కూడా యూరియా రైతులకు అందుబాటులో ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేటు డీలర్లు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా, ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు అమ్మితే రైతులు తమకు సమాచారం అందజేయాలని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ శాఖ అధికారి స్రవంతి మాట్లాడుతూ రైతులు ఎన్పిసిఐ లింకు కాని రైతులు దగ్గర్లోని బ్యాంకుకు వెళ్లి లింక్ చేయించుకోవాలని వారికి ప్రభుత్వం అందించే అన్నదాత సుఖీభవ వర్తిస్తుందని తెలిపారు. రైతులు కు కేంద్ర ప్రభుత్వం అందించి పీఎం ఎఫ్బి వై పథకంలో భాగంగా సిఎస్ఇ సెంటర్లో రైతు తమ పాసుపుస్తకం తీసుకెళ్లి కందులకు ఎకరానికి రూ300 ఇన్సూరెన్స్ చేసుకుంటే పంట చేతికి రాని ఎడల ప్రభుత్వం ఇన్సూరెన్స్అందిస్తుందనితెలిపారు. ఇన్సూరెన్స్ చేసుకోవడానికి నేటితో గడువు పూర్తి అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖసిబ్బందిదినేష్,పెద్దన్న,వీఆర్వో జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా సమాజాభివృద్ధికి విఘాతం




– పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ స్పష్టం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సంధ్బంగా మదనపల్లి మహిళా డిగ్రీ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.బుధవారం కళాశాల నందు జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ క్రిష్ణవేణి మాట్లాడుతూ సమాజంలో మానవతా విలువలు మెరుగు పడినప్పుడే మానవ అక్రమ రవాణాకు శాశ్వత పరిష్కారం ఉంటుందన్నారు.గత కొన్ని సంవత్సరాలగా అనేక మంది అదృశ్యమయ్యారని,వారి ఆచూకీ తెలియకపోవడమే మానవ అక్రమ రవాణా కు నిదర్శనం అని పేర్కొన్నారు. సమిష్టిగాసమస్యనుఎదుర్కొన్నప్పుడే అది అదుపులో ఉంటుందన్నారు. పోర్డ్ సంస్థ డైరెక్టర్ జల్లా లలితమ్మ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఆనేక రూపాలలో జరిగే అవకాశం ఉందన్నారు. కావున బయటవ్యక్తులతో, పరిచయం లేని వారిని నమ్మకూడ దన్నారు. ఒంటరిగా జాతర్లకు, ఫంక్షన్లుకు వెళ్ళకూడదని, పరిచయం లేని వారు ఇచ్చే తినే తిను బండారాలు తీసుకోరాదని, సెల్ ఫోన్, సోషియల్ మీడియా,ఆన్లైన్‌సేఫ్టీగురించిఅవగాహనకలిగి వుండాలని సూచించారు. విద్యార్థినులుక్రమశిక్షణతోచదువుకొనిమంచిభవిష్యత్తుకు అందుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది రమాదేవి,ఏఎస్ఐ రమణ,పోర్డ్ సంస్థ సిబ్బంది ప్రమీల,రాధా రాణి,నిర్మల,అల్తఫ్, జయలక్ష్మి, నరసింహులు,అధ్యాపకులు,విద్యార్థినులు పాల్గొన్నారు.

# మిట్స్ డీమ్డ్ యూనివర్సిటీకి ప్రతిష్టాత్మక ఎన్.బి.ఏ అక్రిడిటేషన్

– కరస్పాండెంట్ ఎన్.విజయ్ భాస్కర్ చౌదరి హర్షం



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ యూనివర్సిటీలో గల బి.టెక్,ఎం.బి.ఏ మరియు ఏం.సి.ఏ కోర్సులకు నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ (ఎన్.బి.ఏ) ద్వారా 3 సంవత్సరాల పాటు అక్రిడిటేషన్ లభించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ అక్రిడిటేషన్ పొందడం అనేది విద్యా నైపుణ్యం,నాణ్యమైన విద్య మరియు ఫలితాల ఆధారిత అభ్యాసానికి మా స్థిరమైన నిబద్ధతకు గుర్తింపు అని ఆయన అన్నారు.ఈ మైలురాయి పరిశ్రమ–సంబంధిత కార్యక్రమాలనుఅందించడంలోవిద్యార్థులఉపాధిని పెంపొందించడంలో ఉపయోగపడతాయని అన్నారు.బి.టెక్ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ఇంజనీరింగ్,సివిల్ ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్ మరియు ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్,ఎలక్ట్రానిక్స్,కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మరియు మెకానికల్ ఇంజనీరింగ్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లోని ఎం.సి.ఏ,ఎం.బి.ఏ ప్రోగ్రాంలకు ఈ అక్రిడిటేషన్ లభించినట్లు,2028 జూన్ 30 వరకు ఈ అక్రిడిటేషన్ ఉందని ఆయన అన్నారు.ఆధునిక పాఠ్యాంశాలు అండ్ మౌలిక సదుపాయాలు,నిరంతర నాణ్యత మెరుగుదలలో భాగంగా విద్యార్థులు నవీకరించబడిన సిలబస్‌లు,అర్హత కలిగిన అధ్యాపకులు మరియు అధునాతన టెక్నాలజీతో ప్రయోగశాల నుండి ప్రయోజనం పొందుతారని ఆయన అన్నారు.ఈ అక్రిడిటేషన్ లభించడానికి దోహదపడిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుల్లంపేట ఎంపీ యూపీ స్కూల్‌లో ఎంపీడీవో ఆకస్మిక తనిఖీ



**పుల్లంపేట, మేజర్‌న్యూస్ :** పుల్లంపేట మండలం శివాలయం వీధిలో ఉన్న ఎంపీ యుపి స్కూల్లో ఎంపీడీవో జయశ్రీ ఆకస్మిత తనిఖీ చేశారు. అక్కడ ఉన్న ఆర్వో ప్లాంట్ ను మరియు పరిసరాలను పరిశీలించారు. అలాగే హాజరు పట్టికను రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే ప్రతి విద్యార్థిఉన్నత స్థితికి రావాలంటే పాఠశాలలో మంచివాతావరణంఉండాలని,అలా ఉన్నప్పుడే విద్యార్థులు కూడా బాగా చదువుకునే వాతావరణం ఏర్పడుతుందని, కావున పాఠశాల సిబ్బంది ఎటువంటి ఇబ్బందులు లేకుండాప్రభుత్వంఅందించే ప్రతి కార్యక్రమాన్నివిద్యార్థులకుచేరేలా చర్యలు తీసుకోవాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవోశ్రీధర్‌రెడ్డి,పాఠశాలప్రధానో పాధ్యాయులు అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మానవత చిట్వేలి శాఖ ఆధ్వర్యంలో నిరుపేదలకుఅన్నదానం

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా. చిట్వేలి నివాసి సూర్య రిపోర్టర్ ఎర్రం శెట్టి మస్తాన్ రాయలు తన మిత్రుడు జ్ఞాపకార్థం చిట్వేలిమానవతా సేవా సంస్థలో బుధవారం స్థానిక సోమేశ్వర స్వామి, శివాలయం దగ్గర పేదలకు. పారిశుద్ధ కార్మికులకు యాచకులకు అన్నదానం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా ఆ శాఖ చైర్మన్ కే సాయిరాం మాట్లాడుతూ పదిమంది నిరుపేదలకు కడుపు నింపడంలో ఉన్న ఆనందం ఎందులోలేదన్నారు. అన్ని దానాల్లే కల్లా అన్నదానం మిన్న అని పెద్దలు ఊరికే చెప్పలేదని ఈ సందర్భంగాఆయనగుర్తుచేశారు. పుట్టిన రోజులకు జ్ఞాపకాల వ్యక్తులు మన కండ్ల ముందులేకపోయినా వారిని గుర్తు పెట్టుకుని పది మందికి అన్నం పెట్టాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చిన వారి మంచి మనసుకు భగవంతుడుసహకరించాలని మనస్ఫూర్తిగా ఆయనకోరుకుంటూతెలిపారు. కార్యక్రమంలోచైర్మన్‌కే. సాయిరాం. కార్యదర్శి కుంభగిరి మునిరావు,డైరెక్టర్ తురక రంగారెడ్డి, డైరెక్టర్ నరసరామయ్యటీచర్ అన్నయ్య పాల్గొన్నారు



# బ్యాంకులలో దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

– బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించండి – ఆర్థిక మోసాలను నివారించేలా చర్యలు తీసుకోవాలి – బ్యాంకర్లతో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు  సమీక్ష సమావేశం

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** బ్యాంకుల భద్రతా ప్రమాణాలపై జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో బుధవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు  మాట్లాడుతూ బ్యాంకులలో దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, బ్యాంకులలో సీసీ కెమెరాల వినియోగం గురించి ఆరా తీశారు. సీసీ కెమెరాలు రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు క్యాష్ కౌంటర్లు, ఏటీఎంలు, లాబీలు అన్నింటినీ కవర్ చేసే విధంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. నగదు రవాణా సమయంలో శిక్షణ పొందిన లైసెన్స్ కలిగిన ఆయుధం ఉన్న గార్డులను నియమించాలన్నారు. బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు తెలిసి ఉండాలన్నారు.



ప్రతి బ్యాంకులో కూడా సెక్యూరిటీ గార్డులను నియమించాలి. ప్రధాన బ్యాంకులలో అధికంగా సెక్యూరిటీ గార్డులను నియమించాలి. అత్యవసర పరిస్థితుల్లో బ్యాంకులో ఏదైనా జరిగితే అలారం పోలీస్ స్టేషన్లో మ్రోగేలా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకులోని అందరూ ఉద్యోగులు, మరియు ఔట్సోర్సింగ్ సిబ్బందిపై పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరిగా జరిపించాలి. బ్యాంకు పరిసరాలలో ముఖ్యంగా రాత్రిపూట సరైన వెలుతురు కల్పించాలి. అత్యవసర కాల్ నెంబర్లు మరియు హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలి. ప్రతి ఖాతా దారుడి లావాదేవీలను అప్రమత్తంగా గమనిస్తూ ఉండాలి. సైబర్ నేరగాళ్ల మీద దృష్టి పెట్టండి. ఓటీపీల గురించి ఖాతాదారులను హెచ్చరిస్తూ ఉండండి. బ్యాంకులలో అపరిచిత వ్యక్తులను గమనించి నప్పుడు అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీసులకు తెలియ జేయండి. సీసీ కెమెరాల రికార్డు దృశ్యాన్ని కనీసం 6 నెలలు నిల్వ ఉండేలా భద్రంగా చూసుకోవాలి. ఎవరైనా ముఖం కనబడకుండా బ్యాంకుకు వస్తే వారిని ముఖం చూపించమని అడగాలి, అనుమానం వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి. అనుమానాస్పద బ్యాంకు ఖాతాలను పోలీసు వారు అడిగినప్పుడు వెంటనే అందించేలా పోలీసులకు సహకరించాలన్నారు. బ్యాంకు లోకి వచ్చిన ఖాతాదారులను హెచ్చరిస్తూ మోసాల గురించి తెలియ జేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పబ్లిక్ అడ్రసింగ్‌సిస్టంఏర్పాటుచేయాలన్నారు. కొన్ని ప్రదేశాలలో దొంగతనాలు జరిగిన సీసీటీవీ దృశ్యాలను బ్యాంకర్లకు ఐటీ కోర్ టీం సిబ్బంది స్క్రీన్ మీద  చూపించారు. జిల్లాలోని పోలీసు అధికారుల ందరూ బ్యాంకులను సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని బ్యాంకుల దగ్గరకు పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లి పాయింట్ బుక్ ను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని ప్రజలలో ఆర్థిక సంస్థల పట్ల నమ్మకం పెరుగుతుందని ఎస్పీ  పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు (ఎస్పీ పరిపాలన) వెంకటాద్రి , జిల్లా బ్యాంకర్ల ఎల్ డి ఎం, శ్రీ. ఆంజనేయులు, ఎస్బిఐ, చీఫ్ మేనేజర్ మల్లేశ్వరరావు . జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లు, క్రైమ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాజా రమేష్, సైబర్ సెల్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ జాన్ జోసెఫ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్వం కళాశాలలో డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం ప్రారంభం






– కళాశాల ఛైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి వెల్లడి

**కురబలకోట,మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా, కురబలకోట మండలం,అంగళ్లు వద్ద గల విశ్వం ఇంజనీరింగ్ కాలేజీ నందు ఎడునెట్ ఫౌండేషన్ మరియు వోడాఫోన్ ఇంటిలిజెంట్ సొల్యూషన్స్ సంస్థలు సంయుక్తంగా విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ఉచిత డిజిటల్ లర్నింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాబోయేతరం టెక్ నాయకులను తీర్చిదిద్దే పునాది కార్యక్రమమని,విద్యార్థులకు స్వయంగా నేర్చుకునే ప్లాట్ ఫామ్ ద్వారా వివిధ రకాల నైపుణ్యాలను నేర్చుకునేలా అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం నందు విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లర్నింగ్,సైబర్ సెక్యూరిటీ, లైనెక్స్,క్లౌడ్ కంప్యూటింగ్,బ్లాక్ చైన్,పవర్ బిఐ ,ఫుల్ స్టాక్ వెబ్ డెవలప్మెంట్,డేటా అన్లటిక్స్ కోర్సులు ఉచితంగా డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమం ద్వారా నేర్చుకునే అవకాశం కల్పిస్తున్నారు. దీని ద్వారా పరిశ్రమకు అనుగుణమైన యూస్ కేసులు, ఇండస్ట్రీ నిపుణులచే ప్రత్యక్ష శిక్షణ ఇంటెన్షిప్స్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చే విధంగా ఈ రెండు సంస్థలు విశ్వం ఇంజనీరింగ్ విద్యార్థులను తీర్చేదిద్దునున్నాయి. ఈ భాగస్వామ్యం ద్వారావిశ్వంఇంజనీరింగ్ విద్యార్థులకు అంతర్జాతీయ వేదికలు పరిచయమవుతాయని డీన్ పబ్లిక్ రిలేషన్స్ పూజారి అంజప్ప తెలియజేశారు. విజన్ కుమార్గంచూపేవిద్యాకేంద్రంగావిశ్వం ఇంజనీరింగ్ కాలేజ్‌మారనున్నదని ప్రిన్సిపా ల్ డాక్టర్ డి.రమణా రెడ్డితెలిపారు. గ్రామీణపట్టణప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రపంచస్థాయి నైపుణ్యాలు వృత్తి అవకాశాలు ఉన్నత గుర్తింపును అందించడానికి మేము కృషి చేస్తున్నామని విశ్వం ఇంజనీరింగ్ కాలేజ్ మేనేజ్మెంట్ ఎం.ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు.

# సంక్షేమ పథకాల అమలులో ఏపీ దేశానికే ఆదర్శం

– టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం వెల్లడి



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్** : సంక్షేమ పథకాల అమలులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని టిడిపి చేనేత విభాగం రాష్ట్ర నాయకులు బొమ్మిశెట్టి పురుషోత్తం పేర్కొన్నారు. సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 33,34,35 వార్డులలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా బొమ్మిశెట్టి పురుషోత్తం మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సూచనల మేరకు బీకే పల్లి,33,34,35 వార్డుల నందు విస్తృతంగా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ప్రజాక్షేత్రంలో ప్రజల ప్రభుత్వంగా ఒక పరిష్కార వేదికగా ప్రజలలో నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.సుధాకర్, పోతబోలు ఇన్చార్జి వెంకటేష్,యూనిట్ ఇన్చార్జి భాగ్యలక్ష్మి,రామిశెట్టి రెడ్డి కేశవ,గడ్డం సురేష్,బూత్ ఇన్చార్జిలు బొమ్మిశెట్టి సురేంద్ర, ఆదినారాయణ, ద్వారకానాథ్ కృష్ణమూర్తి, చంద్రమోహన్, అమరనాథ్, గురునాథ్,అరుణ,భాను ప్రసాదుల నేతృత్వంలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ఏడాది పాలన అద్భుతంగా సాగిందని,సూపర్ సిక్స్ పథకాలలో భాగమైన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, తల్లికి వందనం,సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను సకాలంలో లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. పట్టణంలో మౌలిక సదుపాయాలు కల్పనకు ఆయన అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలు అన్నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు. అలాగే వార్డులో ఉన్నటువంటి కరెంటు పోల్స్,నీటి సమస్యలు,డ్రైనేజీ కాలువలు,సీసీ రోడ్ల సమస్యలు ప్రజల ద్వారా తెలుసుకొని ఎమ్మెల్యే సహకారంతో వాటిని సత్వరమే పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీలోని కుటుంబ సాధికార సారథులు (కేఎస్ఎస్), వార్డులోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# పలు వివాహాలకు హాజరైన ముక్కా రూపానంద రెడ్డి

**రైల్వేకోడూరు ,మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు నియోజకవర్గంలో జరిగిన పలు వివాహాలకు, రిసెప్షన్‌లకు హాజరైన వధూవరులను ఆశీర్వదించిన రైల్వేకోడూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, కూడా చైర్మన్ ముక్క రూపనంద రెడ్డి. అందులో భాగంగా రైల్వే కోడూరు మండల పరిధిలోని రాఘవ రాజపురం గ్రామానికి చెందిన ముద్దపోలు లీలావతి ముద్దపోలు సురేష్‌ల కుమార్తె మౌనిక అనుదీప్ సాయిల వివాహ రిసెప్షన్ పటణంలోని చిట్వేల్ రోడ్డులో ఉన్న విజయ కన్వెన్షన్ లొ జరిగిన వివాహ రిసెప్షన్ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



# ఆటపాటల్లో గెలుపు ఓటములు సహజమే

సంకల్పంతో ముందుకు సాగడమే



**ఓబులవారిపల్లి ,మేజర్ న్యూస్:** యువత కుఆటపాటల్లో గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్క క్రికెట్ టీం కూడా సంకల్పంతో ముందుకు సాగడమేనని తెలుగుదేశంయువ నాయకులు ముక్కాసాయి వికాస్ రెడ్డి తెలిపారు. ఆయన ముదినేపల్లి క్రికెట్ టోర్నమెంట్లో ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్ కు 30000 రూపాయలు బహుమతిగా అందజేశారు. గత కొద్దిరోజులుగా అనేక టీములు ఈ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నాయని చివరికి పవన్ టీం, గోల్డ్ స్టార్ టీం జట్లు హోరాహోరీగా తలపడ్డాయని అందులో పవన్ టీం గెలిచిందని గెలిచిన టీంకు బహుమతులు అందజేశారని కోచ్ టీం సభ్యులు తెలిపారు. ముక్కా సాయి వికాస్ రెడ్డికి క్రికెట్ టీం సభ్యులుఘన స్వాగతం పలికారు. ఆయనకుపూలమాలవేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నియోజకవర్గంగా క్రికెట్ ఆడుతున్న యువతకు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా మేమున్నామంటూ భరోసా ఇస్తూ సహాయ సహకారాలు ప్రతి ఒక్కరికి అందిస్తారని అదేవిధంగా ముదినేపల్లి క్రికెట్ టోర్నమెంట్ ముక్కాసాయి వికాస్ రెడ్డన్న చేతులు మీదుగా సహాయ సహకారాలు అందుకోవడం మాకు ఎంతో సంతోషంగా ఉందని కోచ్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం నాయకులు అక్బర్, చంద్ర, తెలుగుదేశం యువ నాయకులు అన్నెపు మహేష్, రోటో ఆర్టిస్ట్, ఇసుకపాటి శేఖర్, క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు, ముక్కా సాయివికాస్ రెడ్డి యూత్ పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సాధువులకు, యాచకులకు ఆకలి తీరుస్తున్న బోలా శంకర్ సేవా సమితి



**రైల్వే కోడూరు,మేజర్‌న్యూస్** : రైల్వే కోడూరు పట్టణంలోని టోల్గేట్ సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్డు, పాత బస్టాండ్ నందలి బుధవారం బోలా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర ఆధ్వర్యంలో ఆకలితో ఉన్న యాచకులకు,సాధువులకు భోజనముతో పాటు స్టీల్ ప్లేటు గ్లాసు వాటర్ బాటిళ్లు ఇచ్చి ఆదుకున్నారు. ఈ కార్యక్రమములో కమిటీ సభ్యులు వాసా బాబు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో చీని, నిమ్మ చెట్లు



**రైల్వేకోడూరు,మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు లోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ఉద్యాన శాఖ కలిసి ప్రభుత్వ నర్సరీ ఏపీ మోడల్ నర్సి నందు నాణ్యమైన చీని,నిమ్మ మొక్కలు ఉద్యాన రైతులకు అందుబాటులో ఉన్నాయని రైల్వేకోడూరు హార్టి కల్చర్ ఫామ్ ఉద్యాన అధికారి బి లోకేష్ తెలిపారు. ఈ మధ్యకాలంలో చీని, నిమ్మ తోటలలో చీడపీడలు ఉధృతి పెరగడం వలన పంటల విస్తీర్ణం క్రమంగా తగ్గుతోందని ఈ సమస్యను అధిగమించడానికి రైతులకు మేలైన రకాలు నాణ్యమైన మొక్కలను ప్రభుత్వ నర్సేల నుండి కొనుగోలు చేయాలని తెలిపారు . ప్రధానంగా మొక్కలు ఎంపికలో జాగ్రత్త వహించాలని చీనిలో అయితే రంగపూర్ మీద అంటు కట్టిన రెండు నుండి రెండున్నర అడుగుల ఎత్తు కలిగి నాలుగైదు ఆరోగ్యకరమైన కొమ్మ నుండి రెండున్నర నుండి మూడున్నర సెంటీమీటర్లు మందం కలిగిన మొక్కలను ఎంపిక చేసుకోవడం వలన చీడపీడలను తట్టుకొని అధిక దిగుబడులను పొందవచ్చు అన్నారు.అదే విధంగా నిమ్మలో బాలాజీ , పెట్లూరు సెలెక్షన్ వంటి నిమ్మరకాలను సాగు చేయడం వలన చీడపీడలను తట్టుకొని రైతులు అధిక దిగుబడులనుపొందవచ్చుఅన్నారు.ఉద్యాన రైతులకు నాణ్యమైన మొక్కలను అందించే ఉద్దేశంతో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ ఏపీ మోడల్ నర్సరీ నందు రంగపూర్ మొలకలపై కట్టినచీనిఅంట్లు80,000వేలు మొక్కలు పెట్లూరు నిమ్మ మొక్కలు 15,000 వేలు దాకా రైతులకు అందుబాటులో ఉన్నాయని తమ నర్సరీలో చీని మొక్క ధర 55 రూపాయలు నిమ్మ మొక్క ధర 25 రూపాయల నిర్ణయించామని అయితే ఉపాధి హామీ రైతులకు అయితే మొక్కలను ఉచితంగా ఇస్తామన్నారు.రైతులు ఉద్యాన శాఖ అధికారుల సలహాలుసూచనలుపాటించి నాణ్యమైన మొక్కలను ఎంపిక చేసుకొని సాగు చేయడం ద్వారా సుమారు 30 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుందన్నారు.



# బొప్పాయి వ్యాపారస్తులకు లైసెన్స్ లేని వారిపై చర్య తీసుకోవాలి

### సిఐటీయు, రైతు సంఘం డిమాండ్



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో, బొప్పాయి వ్యాపారస్తులు, సెట్లు సిండికేట్ ఐ, బొప్పాయి రైతుల కు ధర తగ్గిస్తున్నారని, లక్షలు, కోట్లలో వ్యాపారం చేస్తున్న వ్యాపారస్తులు, మధ్య దళారులు నియంత్రించడానికి లైసెన్సులు లేని వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు పందికాళ్ళ మణి, ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. లైసెన్సు ఉన్న వ్యాపారస్తులు గిట్టుబాటు ధర లేకుండా, ధర తగ్గించి, రైతులను మోసం చేసే వారి లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మధ్య దళారుల యొక్క, మోసాలకు, అడ్డు అదుపు లేదన్నారు. సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద, సోమవారం, బొప్పాయి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, సబ్ కలెక్టర్ కోరగా, న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన మరుసటి రోజే, దళారులు సెట్లు సిండికేట్ అయి మంగళవారం మరలా రెండు రూపాయలు తగ్గించారన్నారు. 16 రూపాయల నుంచి, 11 రూపాయలకు ధర తగ్గించారన్నారు, తిరిగి బుధవారం మరల ధర తగ్గించాలని, ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓ టన్నుపై ఒక రైతు ,18 టన్నులు లోడు పైన ఒకటిన్నర లక్ష రూపాయలు నష్టపోతున్నారన్నారు. మరోపక్క 1000 కేజీలకు, 100కేజీలు సూటు పేరుతో రైతులను మోసం చేస్తున్నారన్నారు. రైతులు, తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. సూటు రద్దు చేయాలన్నారు. వ్యాపారస్తులపైన, ప్రభుత్వం నియంత్రణ లేదని, బొప్పాయిరైతులకు కనీసం కిలో25 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మామిడి రైతులు ఈసారి పలుపు జూసుఫ్యాక్టరీలు సిండికేట్ వల్ల మామిడి రైతులుతీవ్రంగా నష్టపోయారు అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన నాలుగు రూపాయల సబ్సిడీ ఇంతవరకు రైతు అకౌంట్లో పడలేదు అన్నారు. అధికార పార్టీ కూటమి వారు, ప్రజా ప్రతినిధులు, దీనిపైన స్పందించి, ప్రభుత్వం ఒక నిర్ణయం చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు వైఖరి మారాలని,కేసులుపెడతామని,రైతులను బెదిరించడం మానుకోవాలని, రైతులను మోసం చేస్తున్న దళారుల పైన చర్యలు తీసుకోవాలని, లేకుంటే నియోజకవర్గంలోని ఐదు మండలాల బొప్పాయి రైతులురోడ్డుపైకిరావాల్సివస్తుందని హెచ్చరించారు. సబ్ కలెక్టర్ వై కోమ్ నైదియ దేవి మేడం గారు, రైల్వే కోడూరులో, రెండు రోజుల్లో, రైతులు, వ్యాపారస్తులతో, మార్కెటింగ్ అధికారులతో, జాయింట్ మీటింగ్, ఏర్పాటు చేస్తామని, హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలోఆంధ్రప్రదేశ్ రైతు సంఘనాయకులు,వైఆదినారాయణ, తుంగ శివకృష్ణ, మన్నూరు విశ్వనాథరెడ్డి, తిరుమల చరణ్, ఈర్ల. ఈశ్వరయ్య, వై. ప్రేమ్ చంద్, పాల్గొన్నారు.

# కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత (బాలురు) పాఠశాల అభివృద్ధిలో మైలురాయి - సీసీ రోడ్డు ప్రారంభం

**పీలేరు మేజర్‌న్యూస్ :** బుధవారం కోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్ర మంలో పాఠశాలస్కూల్‌కమిటీచైర్ పర్సన్ కాంతమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధే తమ ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యాసానికి అనువైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఉండే తాము, సౌకర్యాల లోపం లేకుండా పాఠశాలను ముందుకు తీసుకెళ్లేం దుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం సిబ్బంది, ప్రధానోపాధ్యాయుల సహకారం అమూల్యమని ప్రశంసించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ శంకరయ్య మాట్లాడుతూ "ఈ రోడ్డు నిర్మాణం మా పాఠశాల అభివృద్ధికి ఒక కీలక ఘట్టం. గతంలో పాఠశాలకు వెళ్లే దారిలో నేల చిత్తడి మరియు అసౌకర్యం కారణంగా పిల్లలు మట్టి, దుమ్ముతో ఇబ్బందులు పడేవారు. ముఖ్యంగా వర్షాకాలంలో రాకపోకలకు ఆటం కంగా ఉండేదని . ఇప్పుడు సీసీ రోడ్డు వలన విద్యార్థులు మరియు సిబ్బంది సురక్షితంగా, శుభ్రమైన మార్గంలో పాఠశాలకు చేరుకునే అవకాశం లభిస్తోంది.ఈ రోడ్డు నిర్మాణం ఉపాధి హామీ పథకం నిధుల కింద చేపట్టబడింది. మెయిన్ రోడ్డునుండి పాఠశాల లోపలికి సుమారు 41 మీటర్ల మేర సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేయడం జరిగింది. పనులు నాణ్యతగా పూర్తయ్యేలా జిల్లా ఇంజినీరింగ్ విభాగం, స్థానిక అధికారులు, కాంట్రాక్టర్లు ఎంతో సహకరించారని అన్నారు.



భవిష్యత్తులో మరిన్ని మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణ రెడ్డి, రేణుకా దేవి, ఉపాధ్యాయులుసుదర్శన,సురేంద్రరెడ్డి, కాంట్రాక్టర్లు మల్లికార్జున రెడ్డి, నారాయణ రెడ్డి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలోని గ్రామాలలో ఆర్థిక ఆరోగ్య విషయాలలో దత్తత కార్యక్రమం



**చిన్నమండెం మేజర్‌న్యూస్ :** మండలములోని కొత్తపల్లి గ్రామం కొత్తపల్లి సచివాలయంలో బుధవారం మండల స్పెషల్ అధికారి సత్యనారాయణ గ్రామంలోని ఉన్నత స్థాయి వారితో సమావేశం నిర్వహించి ఈ గ్రామంలో ఆర్థిక అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నటువంటి వారిని తత్త కార్యక్రమం తీసుకోవాలని ధనిక వర్గానికి చెందినటువంటి వారు పేదలను అన్ని విధాల ఆదుకునే విధంగా చూడాలని ఆయన కోరారు గ్రామాలలో అనారోగ్యం పాలై ఆసుపత్రికి పోయే పరిస్థితి లేక పూటకు తిండిగడిచే పరిస్థితి లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఫాలో అవుతూ ఉండడం ఆయా గ్రామాల ధనిక వర్గాలకు మాత్రమే తెలుసు కాబట్టి అటువంటి వారిని ఆర్థిక పరిస్థితులు అనారోగ్యానికి కావలసినటువంటి సదుపాయాలు కల్పించాలని గ్రామాలలో ఇలాంటి సమావేశంలో జరపడం జరిగిందని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ తెలిపారు ఈ సమావేశంలో గ్రామస్థాయి ఉన్నత వర్గాలు సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# స్పెషల్ పిపిగా అమరనారాయణ బాధ్యతలు స్వీకరణ



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల విచారణకు ఏర్పాటు చేసిన తిరుపతి ప్రత్యేక న్యాయస్థానానికి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా మదనపల్లె పట్టణానికి చెందిన చెందిన సీనియర్ న్యాయవాది ఆలుగూరి అమరనారాయణను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నియమించడం,ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా బుధవారం ఆయన తిరుపతిలో స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు.తనకు ఈ పదవి రావటానికి కారకులైన ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ తనకు లభించిన ఈ పదవికి పూర్తిన్యాయం చేస్తామన్నారు.

# మామిడి పంటలతో కుదేలైన రైతులకు బ్యాంకుల బెదిరింపులు

**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో ఈ మధ్యకాలంలో మామిడి పంటతో రైతులు కుదేలైన సందర్భంగా మండలంలోని సంబంధిత పలు బ్యాంకులలో అప్పు తీసుకున్న రైతులకు ఒక్కసారిగా నోటీసులు పంపడంతో రైతులు బెంబేలెత్తుతున్నారని కొంతమంది రైతులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.స్థానిక మండలంలో మామిడి రైతులు ఎంతో ఆశతో పంటపై పెట్టుకున్న ఆశలన్నీ అడియాశలు అవడంతో అప్పు తీసుకున్నబ్యాంకులద్వారానోటీసులురావడంతోరైతులు కుదేలు అవుతున్నారని కొంత జాప్యం కలిగించి సంబంధిత అప్పు తీసుకున్న రైతులకు ఊరట నిచ్చే విధంగాప్రభుత్వంసహరించాలనిరైతులువిన్నవిస్తున్నారు.ఎన్నడూ లేని విధంగా మామిడిపంట ఈ దఫా లక్షలాది రూపాయిలు వెచ్చించి పంటను సాగు చేయడం వల్ల ఆపంట ఒక్కసారిగా ప్రకృతి వైపరీత్యాలతో మామిడి రైతులను నడ్డి విరచడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులను బ్యాంక్ అధికారులు నోటీసులుపంపించడంకడతారా,కట్టరాఅన్నబెదిరింపులతో పలు రకాల ఇక్కట్ల గురవుతున్నారు.రాష్ట్రప్రభుత్వంకొంతమేర మామిడి రైతులకు ఊరట కలిగించే విధంగా కాపాడాలని అప్పు తీసుకున్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# సామాజిక చైతన్యానికి సాంఘిక శాస్త్ర క్లబ్ దిక్సూచి కావాలి

- విద్యార్థుల్లో వినూత్న ఆలోచనలు పెంపొందించేలా క్లబ్ సేవలందించాలి
- డైట్‌లో సాంఘిక శాస్త్ర క్లబ్ ప్రారంభం సందర్భంగా ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు




**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి వారిని చైతన్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దే ఓ దీపస్తంభంలా సాంఘిక శాస్త్ర క్లబ్ సేవలందించాలని డైట్ ప్రిన్సిపల్ అజయ్ కుమార్ బాబు సూచించారు. బుధవారం జిల్లా విద్యా శిక్షణా సంస్థ( డైట్) నందు సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నేతాజీ సాంఘిక శాస్త్ర క్లబ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లోచరిత్ర, రాజకీయ, భూగోళ శాస్త్రం, ఆర్థిక వ్యవస్థలపై అవగాహన పెంపొందించేలా క్లబ్ పని చేయాలన్నారు. పాఠ్యాంశాలనుసులభంగాఅర్థం చేసుకునేందుకు, విద్యార్థులలో ఆసక్తిని పెంపొందిం చేందుకు దోహదపడే కృత్యాతార బోధనకు క్లబ్ తోడ్పడాలన్నారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన మరొక ముఖ్య అతిథి ఓపెన్ స్కూల్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు క్లబ్ తోడ్పడాలన్నారు. పాఠ్య పుస్తకాలకు పరిమితంగా కాకుండా సమకాలీన సామాజిక సమస్యలపై అవగాహన కల్పించేలా క్లబ్ తన సేవలను అందించాలన్నారు. అనంతరం క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ సమాజంపై ప్రభావం చూపగలిగే చైతన్యవంతమైన పౌరులను తయారు చేసేలా సేవలందించడమే క్లబ్ ప్రధాన ఉద్దేశం అన్నారు. జిల్లాలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు వారి బోధనలో క్లబ్ ద్వారా సహకారాన్ని అందిస్తామన్నారు. ఉపాధ్యాయుల సహకారంతో ఈ క్లబ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, విద్యార్థులు దానిని సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకట సుబ్బారెడ్డి, శివ భాస్కర్, గిరిబాబు యాదవ్ శ్రీనివాసులు, శివప్రసాద్, కేదార్నాథ్, ఉషా మాధురి, ఛాత్రోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ హాకీ టోర్నమెంట్లో రన్నరప్‌గా నిలిచిన కలికిరి బాలికలు




**కలికిరి మేజర్‌న్యూస్:** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ హాకీ టోర్నమెంట్ 2025లో సైనిక్ స్కూల్ బాలికలు జట్టు రన్నరప్ గా నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపల్ సిఎస్ పరదేశి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక్ స్కూల్ చరిత్రలో మొదటిసారి జాతీయస్థాయిలో బాలికలు హాకీ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, అందులో కలికిరి బాలికలు ఫైనల్ కు చేరడం ఆనందదాయకమని, 16 మంది సభ్యులు జట్టు అసాధారణ నైపుణ్యం, పట్టుదలతో మెరిపించి మైంన్ పురి, కపుర్తలా, సంబల్పూర్ లాంటి శక్తివంతమైన జట్లపై గెలుపొందుతూ ఫైనల్‌కి ప్రవేశించిందని, ఈస్ట్ సియాంగ్ సైనిక్ స్కూల్లో జరిగిన ఉత్కంఠ భరిత ఫైనల్లో కలికిరి జట్టు అద్భుతమైన సమన్వయ పోరాట శక్తిని ప్రదర్శించి పోరాడినప్పటికీ వారు తక్కువ తేడాతో గెలుపును కోల్పోవడం బాధాకరమని, 1-2 స్కోర్ లైవ్‌తో ముగిసిన ఈ మ్యాచ్లోవారు గౌరవప్రదమైన సిల్వర్ ట్రోఫీని గెలుచుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ టోర్నమెంట్లో వేద ప్రజ్ఞ అత్యుత్తమ గోల్ కీపర్‌గా ఎంపికై ప్రత్యేక గుర్తింపు పొందిందని తెలిపారు. క్రీడలలో పాల్గొంటే విద్యా ప్రవీణ్యం, శారీరక దృఢత్వం మరియు స్వభావ పరిపక్వత కలబోతగా ఉండే సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతుందని, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దరమే తమ లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ విజయం సైనిక్ స్కూల్ కలికిరి బాలికల స్ఫూర్తిదాయక మైలు రాయిగా ఆయన అభివర్ణించారు.

# పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు

– అందులో భాగమే ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ – తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి ఆరోపణలు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దిరెడ్డి కుటుంబాన్ని అన్నివిధాలుగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని,అందులో భాగంగానే ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేశారని తంబళ్లపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఆరోపించారు.బుధవారం రాజమండ్రి జైలులో ఉన్న ఎంపీ మిథున్ రెడ్డితో ఆయన ములాకత్ అయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమాన్ని గాలికొదిలేసి కక్ష సాధింపు రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. ఎటువంటి ఆధారాలు లేకుండా లిక్కర్ స్కాంలో ఎంపీ మిథున్ రెడ్డిని అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు.పెద్దిరెడ్డి కుటుంబం ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని, వారి సమస్యలపై పోరాడుతుందని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు ఆయన తనయుడు లోకేష్ బాబులు అన్ని మోసపూరిత విధానాలతో ముందుకు వెళ్తారని స్పష్టం చేశారు.పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇబ్బందులు పెట్టి కూటమి నాయకులు ఆనందం పొందుతున్నారని,ఎంపీఅరెస్టుతోకుటుంబసభ్యులు ఎంతో బాధపడుతున్నార న్నారు.ఎన్ని ఇబ్బందులు పెట్టిన పెద్దిరెడ్డి కుటుంబం ఎదురొడ్డి నిలుస్తుందని,కాలం ఎప్పుడూ ఒకే విధంగా ఉండదని మా సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తామని ఘాటుగా హెచ్చరించారు.

# అంగన్వాడీ చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** చిన్నారులకు అంగన్వాడి సెంటర్లలో అందుతున్న సేవల తోవారిఇండ్లను మైమ రిపిస్తున్నట్లు ఎంపీడీవో థామస్ రాజా సిబ్బందిని కొనియాడారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె వన్ అంగన్వాడి సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసి చిన్నారులకు ఇస్తున్న పౌష్టికాహారం, విద్యా బోధన, హాజరు శాతం, సిబ్బంది పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. మం డల ంలోని ప్రతి అంగన్వాడి సెంటర్ ఇదే స్ఫూర్తితో నిర్వహించడానికి సూచనలు చేస్తా మన్నారు. ఆయన వెంట అంగన్వాడి కార్య కర్తలు ఉమాదేవి, సరస్వతి సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రగతిపథంలో ఏపీ

– సుపరిపాలనలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం తొమ్మిదో వార్డ్ సుభాష్ రోడ్డు ప్రాంతంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.వార్డులో ఇంటింటి ప్రచారంలో ఏడాదిలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ,ప్రజా సమస్యలను తెలుసుకుంటూ అధికారులతో తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఏడాదిలోపూర్తిచేసిసంక్షేమంతోపాటు పోలవరం,అమరావతి నిర్మాణాలను పునరు ద్ధరించి రాష్ట్రంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో మదనపల్లి నియోజకవర్గంలో ఇప్పటివరకు 80 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టడం జరిగిందన్నారు.రానున్న రోజులలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి మదనపల్లిను సుందరమైన నగరంగా తీర్చి దిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబు నాయుడు నాదెళ్ల,సీనియర్ నాయకులు పచ్చిపాల రామకృష్ణ ఆచారి తెలుగు మహిళ కార్యదర్శి విజయమ్మ,భారతీ నాయుడు,నవీన్ చౌదరి,కౌన్సిలర్ మార్పురి నాగార్జున బాబు,జెసిబి వేణు,ఆదిల్ అలీ ఖాన్,ఇంతి యాజ్, గౌస్ ఆజాం,నియోజవర్గ తెలుగు యువత నాయకులు నాదెండ్ల అరుణ్ తేజ,ఆరో వార్డు మాజీ కౌన్సిలర్ బాబ్జి,అచ్చం నాయుడు,పెద్దసంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది స్థానిక మహిళలు పాల్గొన్నారు.



# కార్యకర్తల సంక్షేమమే నా ప్రథమ ధ్యేయం..

దాసరిపల్లి జయచంద్రారెడ్డి



**తంబళ్లపల్లె మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం అని తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మండలంలోని టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు మామ రామకృష్ణప్ప ఉత్తర క్రియల కార్యక్రమంలోపాల్గొ న్నారు. ఈ సందర్భంగా జయ చంద్ర రెడ్డి రామకృష్ణ చిత్రపటానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించి ఆ కుటుంబాన్నిఓదార్చారు.తెలుగుదేశం కుటుంబ సభ్యులకష్టనష్టాలను పాలు పంచుకోవడంలో ముందుండే సంస్కారాన్ని మా అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు మాకు నేర్పారని ప్రతి కార్యకర్త తన కుటుంబ సభ్యుడిగా ఎంచు కొని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి కోట బి ఏం ఆర్, తరుగు శివారెడ్డి, ఆనంద నాయుడు, అది రెడ్డి, దేరంగుల చంద్ర, సోమశేఖర్, జయ రామిరెడ్డి, శివరాం, మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.